క్లుప్తంగా

పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్దు



డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజు

కడెం: ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లొద్దని ఎస్సై కొసన రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతోపాటు అన్ని ధ్రువపత్రాలు కల్గి ఉండాలన్నారు. మైనర్లకు ఆటోలిస్తే యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్సైలు భీంరావు, దేవ్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

భూమిపూజ

కుంటాల: లంబాడాల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్, జగదాంబ ఆలయ నిర్మాణానికి అంబకంటి తండాలో శుక్రవారం భూమిపూజ చేశారు. సర్పంచ్‌ల సంఘం మండల కన్వీనర్ ప్రదీప్‌కుమార్, సర్పంచ్ జాదవ్‌శంకర్, ఎంపీటీసీ సుధాకర్, దేవిదాస్, శంకర్, సంతోశ్, మాన్‌సింగ్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన జాతర



పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

భైంసారూరల్: మండలంలోని ఇలేగాం గ్రామంలో బాపూజీ మహారాజ్ జాతర శుక్రవారం ప్రారంభించారు. ఆలయం నుంచి బాపూజీ మహారాజ్ పాదుకలతో పల్లకిసేవ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి బ పూజీ మహారాజ్ పాదుకలను తీసుకెళ్లగా స్థానికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

విగ్రహ ప్రతిష్టాపన



హోమంలో పాల్గొన్న భక్తులు

తానూరు: మండలంలోని బోంద్రట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు వీధుల్లో పోచమ్మ ప్రతిమను ఊరేగించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ హోమం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కంటివెలుగు ప్రారంభం



కంటిఅద్దాలు అందిస్తున్న సిబ్బంది

కుభీర్: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ విజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి కంటిపరీక్షలు చేసి దృష్టి లోపం ఉన్న వారికి కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఎంపీడీఓ కవిరాజు, ఎంపీటీసీ పోసాని, ఉపసర్పంచ్ విక్రమొద్దీన్, కార్యదర్శి విజయ్, పీరాజీ, లింగన్న తదితరులు ఉన్నారు.

హనుమాన్ దీక్షలు స్వీకరణ

కుంటాల: కుంటాలకు చెందిన పలువురు శుక్రవారం నిజామాబాద్ జిల్లా సారంగపూర్ హనుమాన్ ఆలయంలో హనుమాన్ దీక్ష స్వీకరించారు. 41 రోజులపాటు నియమనిష్టలతో దీక్ష చేస్తామని స్వాములు పేర్కొన్నారు.

జీవాలకు మందు తాగించాలి



జీవాలకు మందు వేస్తున్న నాయకులు

పెంబి: పశువులకు నట్టల నివారణ మందు తప్పనిసరిగా తాగించాలని వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్ సుధాకర్ అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాగించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి విజయ్ జాదవ్, గొర్రెలు, మేకల కాపర్లు మహేందర్, రాజన్న, శ్రీను, శంకర్, సిబ్బంది ఉన్నారు.

గ్రామాల్లో బెల్ట్‌షాపుల జోరు

- ఏరులై పారుతున్న మద్యం
- వేలంపాటను ప్రోత్సహిస్తున్న వీడీసీలు
- ఏడాదికే రూ.లక్షలు వెచ్చించి బెల్ట్‌షాప్ దక్కించుకుంటున్న వైనం
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు



లోకేశ్వరం: కన్నపూర్‌లో కార్డన్‌సెర్చ్‌లో బెల్ట్‌షాపు నుంచి స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు (ఫైల్)

లోకేశ్వరం: గ్రామాల్లో బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా పెరుగుతుండటంతో మద్యం ఏరులై పారుతోంది. పల్లెల్లో ఏడాది పాటు నిర్వహించే బెల్ట్‌షాపు(దుకాణం)ను రూ.లక్షలు వెచ్చించి వేలంలో సొంతం చేసుకుంటున్నారు. దీనికి అంతటికీ గ్రామాల్లో మద్యానికి ఉన్న డిమాండే కారణం. తమకు అందుబాటులో దొరకుతుండటంతో ఎక్కువ మంది మద్యానికి బానిసలవుతున్నారు. మరోవైపు నిర్వాహకులు తమకు ఆదాయం వస్తుండటంతో వేలంలో పాల్గొని అధిక ధరలకు సొంతం చేసుకుంటున్నారు.

‘వేలం’ను ప్రోత్సహిస్తున్న వీడీసీలు..

వేలంలో దక్కించుకున్న బెల్ట్‌షాపులో ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా వసూలు చేస్తూ విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారు. చాలా గ్రామాల్లో బెల్ట్ దుకాణాలపై వీడీసీ(విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ)ల పెత్తనం కొనసాగుతోంది.

ఇటీవల గ్రామాల్లో బెల్ట్‌షాప్ నిర్వహణ కోసం వీడీసీ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. దీంతో అధిక ధరలకు విక్రయిస్తున్నా.. పట్టించుకునేవారు కరువయ్యారు. వేలంలో రూ.లక్షలు వెచ్చించి దక్కించుకున్న బెల్ట్‌షాపులో ఒక్కో బాటిల్‌పై రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు.

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు..

పల్లెల్లో బెల్ట్‌షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతున్నా.. ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు నామమాత్రంగా దాడులు చేస్తున్నారే తప్ప.. ఒక్క కేసు కూడా నమోదు చేసిన దాఖలాల్లేవు. దీంతో అధికారులే ఈ దుకాణాలను ప్రోత్సహిస్తున్నారని తెటతెల్లం అవుతుంది. వినియోగదారులు పెరగడంతో ఏటేటా ఈ దుకాణాల సంఖ్య పెరుగుతున్నాయి.

బెల్ట్‌షాపులతోపాటు గ్రామాల్లో గుట్కా, పేకాట, పీడీఎస్ రైస్ అక్రమరవాణా, గంజాయి వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కిరాణా దుకాణాల్లో సైతం మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మరోవైపు గ్రామాల్లోని బెల్ట్‌షాపుల్లో కల్తీ మద్యం అమ్ముతున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం

గ్రామాల్లో వేలంపాడి బెల్ట్ దుకాణాలు సాగుతున్న విషయం మా దృష్టికి రాలేదు. ప్రజలెవరూ ఫిర్యాదు చేయలేదు కూడా. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు మద్యం అమ్మితే.. ఎంతటివారైనా శాఖపరమైన చర్యలు తీసుకుంటాం. –నజీర్, ఎక్సైజ్ సీఐ, భైంసా

గుట్టు చప్పుడు కాకుండా వేలం..

జిల్లాలోని అధిక గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా వేలంపాటు నిర్వహిస్తున్నారు. లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో రూ.11 లక్షల ఐదు వేలు, రాజురలో రూ.13 లక్షలకు వేలం పాడి బెల్ట్‌షాప్‌ను దక్కించుకున్నారు. సదరు ప్రాంతంలో వైన్సులు ఉన్నా బెల్ట్‌షాపులకు గిరాకీ తగ్గడం లేదు.

ఆధ్యాత్మిక బాటలో లక్ష్మణచాంద

- మండలానికి 73 ఆలయాలు మంజూరు
- రూ.10 కోట్లతో నిర్మాణ పనులు
- ఇప్పటికే 40 ఆలయాలు పూర్తయిన వైనం
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ ప్రజలు



చామన్‌పెల్లిలో పూర్తయిన రామాలయం



పీచరలో నిర్మాణంలో పెద్దమ్మ తల్లి ఆలయం

లక్ష్మణచాంద: ఆధ్యాత్మిక భావనలు, ప్రశాంతతకు నిలయాలుగా నిలుస్తాయి ఆలయాలు. ఏ గ్రామంలో ఆలయాలు ఉంటాయో అక్కడి ప్రజలు భక్తి పారవశ్యంతో, మానసిక ప్రశాంతతతో ఉంటారని పెద్దలు తరచుగా చెబుతుంటారు.

మండలానికి 73 ఆలయాలు మంజూరు..

లక్ష్మణచాంద మండలానికి దేవాదాయశాఖ నిధుల నుంచి ఇప్పటివరకు మొత్తం 73 ఆలయాలు మంజూరయ్యాయి. మండలంలో 18 పంచాయతీల పరిధిలో 23 గ్రామాలున్నాయి. ప్రతీ గ్రామానికి ఒకటి కంటే ఎక్కువే ఆలయాలు మంజూరు చేశారు. లక్ష్మణచాంద వంటి పెద్ద గ్రామానికి నాలుగు ఆలయాలు మంజూరు చేశారు. ఇప్పటికే 40 ఆలయాల్లో నిర్మాణ పనులు పూర్తవగా.. మరో 18 ఆలయాల్లో పనులు వివిధ దశల్లో ఉన్నాయి. మరో 15 ఆలయాల్లో పనులు ప్రారంభించలేదని.. త్వరలో ప్రారంభిస్తామని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

మంత్రి ఐకేరెడ్డి చొరవతో రూ.10 కోట్లు..

రాష్ట్రంలో ఏయే ఒక్క మండలానికి ఇన్ని ఆలయాలను మంజూరు చేసిన దాఖలాలు లేవు. ఉమ్మడి రాష్ట్రంలో మండలంలోని అనేక పురాతన ఆలయాలు నిరాదారణకు గురయ్యాయి. కానీ ప్రత్యేక రాష్ట్రంలో దేవాదాయ శాఖ మంత్రిగా నిర్మల్ జిల్లా వాసి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత మండలంలోని ఆలయాలకు రూ.10 కోట్లు మంజూరు చేశారు.

స్వయంగా మంత్రి అల్లోల.. ఇటీవల మండలంలోని బాబాపూర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద కల్యాణ మండపం ప్రారంభోత్సవ సమయంలో ఈ విషయం చెప్పారు. మండలంలో నిర్మిస్తున్న ఆలయాలతో ఆయా గ్రామాల్లోని ప్రజల్లో ఆధ్యాత్మిక భావం పెరుగుతుందని మండలవాసులు పేర్కొంటున్నారు.

మంత్రి కృషితోనే



గతంలో ఆలయాలకు నిధులు వచ్చేవి కావు. ప్రస్తుతం మంత్రి ఐకేరెడ్డి చొరవతో మా మండలానికి 73 ఆలయాలు మంజూరయ్యాయి. మండల ప్రజల తరఫున మంత్రికి కృతజ్ఞతలు చెబుతున్నాం. – అడ్వాల పద్మ, ఎంపీపీ

సంతోషంగా ఉంది



రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మండలంలో 73 ఆలయాలు నిర్మిస్తుండటం సంతోషంగా ఉంది. ఆలయాలుంటే ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు పెరిగి సన్మార్గంలో పయనిస్తారు. – క్రిష్టారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు

‘కేంద్ర పథకాలతోనే పేదలకు మేలు’



మాట్లాడుతున్న అయ్యన్నగారి భూమయ్య

మామడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతోనే పేదలకు మేలు జరుగుతుందని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కొరిటికల్ గ్రామంలో బీజేపీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. దీనికి ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు పార్టీ బలోపేతంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు నాయుడు మురళీ, ఏలేటి లింగారెడ్డి, దువ్వేందర్ రెడ్డి, శ్రీకాంత్, మహేందర్, లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

ఖానాపూర్: తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ ఖానాపూర్ పట్టణాధ్యక్షుడు నాయిని సంతోష్, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని.. ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, రాము, రవీందర్ రెడ్డి, కిషన్, గంగాధర్, లింగన్న, రుస్తుం, మనోజ్, పరమేశ్వర్‌గౌడ్, రామకృష్ణ, సాయికృష్ణ, లక్ష్మణ్, స్వామి, తదితరులు ఉన్నారు.

స్థలం కేటాయించాలని వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఖానాపూర్: తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పట్టణంలో స్థలం కేటాయించాలని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేఖానాయక్‌ను కోరారు. ఈ మేరకు పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి వినతపత్రం అందించారు. అనంతరం వారిని సన్మానించారు. ఆ సంఘం నాయకులు చిలుక రమణ, రాజేందర్, రమణ, నారాయణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

‘వాహనాల నుంచి ఇంధనం దోచేస్తున్నారు’

భైంసాటౌన్: పట్టణంలోని అసద్‌బాబానగర్‌లో నిలిపి ఉంచిన వాహనాల్లో నుంచి గుర్తు తెలియని దుండగులు పెట్రోలు, డీజిల్ దొంగిలిస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. కొద్దిరోజులుగా రాత్రి ఇంటి బయట పార్క్ చేసిన వాహనాల్లో నుంచి ఇంధనం ఖాళీ అవుతోందని పేర్కొన్నారు. పోలీసులు రాత్రి పెట్రోలింగ్ పెంచి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విధులు బాధ్యతగా నిర్వర్తిస్తే గుర్తింపు



సీఐని సన్మానిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి, సిబ్బంది

ఖానాపూర్: అధికారులు బాధ్యతగా పని చేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుందని నిర్మల్ డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్‌హాల్లో ఖానాపూర్ సీఐగా పని చేసిన అజయ్‌బాబుకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయగా డీఎస్పీ హాజరై మాట్లాడారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సీఐతోపాటు నూతన సీఐ నారాయణ నాయక్‌ను డీఎస్పీ, ఎస్సై శంకర్‌తోపాటు రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు సన్మానించారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఖానాపూర్: పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై ఎస్సై ఆర్.శంకర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎవరైనా కొత్త వ్యక్తులు ఫోన్‌కు ఓటీపీలు పంపినా, మెసేజ్ లింకులు పంపినా వాటిని ఓపెన్ చేయవద్దన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలు చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

పాము కలకలం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌లో ఓ ఇంట్లో శుక్రవా రం పాము సంచరించ డం కలకలం రేపింది. కుటుంబసభ్యులు భయాందోళకు గురయ్యారు. వెంటనే పాములు పట్టే సా ఫిరోజ్‌ఖాన్‌కు సమాచారం ఇవ్వగా.. ఆయన వచ్చి పామును పట్టుకెళ్లి సురక్షిత ప్రాంతంలో వదిలేశాడు.

అటెన్షన్ ప్లీజ్.. దారి లేక నిరుపయోగం



లోకేశ్వరం: మండలంలోని జోహర్‌పూర్ గ్రామంలో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన వైకుంఠధామానికి దారి లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. కల్వర్టు నిర్మించి దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: జగన్నాథ్, ఈజీఎస్ ఏపీవో, లోకేశ్వరం ఫోన్: 9490013836

నేడు ఎమ్మెల్యే రాక

తానూరు: మండల కేంద్రంలోని వ్యవసాయ గోదాంలో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభించేందుకు శనివారం ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి రానున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ నారాయణ రావు పటేల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

నేడు చెక్కులు పంపిణీ

భైంసాటౌన్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందిస్తామని తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. భైంసా ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉదయం 9.30 గంటల నుంచి చెక్కులు పంపిణీ చేస్తామన్నారు.

బాసరలో వాహనాలు తనిఖీ

భైంసా: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని బాసర ఎస్సై మహేశ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలకేంద్రంలో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. స్థానిక శివాజీచౌక్, వివేకానంద చౌక్, రైల్వేస్టేషన్, ఆలయ పరిసరాల్లో వాహనాలు తనిఖీ చేశారు.

విద్యార్థులు చదివేలా చూడాలి

ముథోల్: మండల కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు.. విద్యార్థుల తల్లిదండ్రులతో స మావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థు ల విద్య సామర్థ్యాలను పోషకులతో చర్చించారు. విద్యార్థులు ఇంటి వద్ద చదివేలా చూడాలని ప్రధానాచార్యులు సారథిరాజు పేర్కొన్నారు. పాఠశాల నూతన భవన నిర్మాణానికి పోషకులు, పూర్వవిద్యార్థులు, ఆచార్యులు, పూర్వ ప్రబంధకారిణి సభ్యులు, గ్రామస్తులు విరాళాలు అందించాలని కోరారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	25
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	25

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : సార్
నారాయణ: క్వంట మేనియా

రేపు వాసవీమాత ఆలయ వార్షికోత్సవం

- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ సభ్యులు



విద్యుత్ కాంతుల్లో వాసవీమాత ఆలయం

ఖానాపూర్: పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి, శ్రీ నగరేశ్వర స్వామి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి ఆరో వార్షికోత్సవం ఈనెల 26న ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాల్లో అర్చకులు అభిషేక్ శర్మ, సందీప్ శర్మ, అన్వేషాచార్యుల పూజాది కార్యక్రమాలు చేస్తారన్నారు. ఈనెల 26న మూల విరాట్లకు పంచామృతాభిషేకంతోపాటు మహా సంకల్పం, విశేష గణపతి పూజ, షష్టి పుణ్యాహవచనం, పంచగవ్యమేలనం, రక్షాబంధన ధారణ, అంకురర్పాణ, యాగశాల ప్రవేశం, సర్వతో భద్ర నవగ్రహ వాస్తు క్షేత్ర పాలక యోగినీ మండలారాధనలు, రుద్రహోమం, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, మంగళగౌరీ సమేత నగరేశ్వర స్వామి రమాసహిత శ్రీ సత్యనారాయణ స్వామి వార్లకు కల్యాణం అనంతరం అమ్మవారి శోభాయాత్ర ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈనెల 23 నుంచి 25 వరకు అమ్మవారి జీవితచరిత్ర పారాయణం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. 27న సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఉంటాయని.. భక్తులు పాల్గొనాలని కోరారు.

సేవతోనే సమాజంలో గుర్తింపు



స్వర్గలోక రథం ప్రారంభిస్తున్న నేతలు

కుంటాల: ప్రజలకు అందించే సేవలతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని పలువురు నేతలు పేర్కొన్నారు. కుంటాలలో జుట్టు కళావతి-శ్రీరాములు స్మారకార్థం వారి కుమారులు జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, లక్ష్మణ్, పండరి, ప్రకాశ్ శుక్రవారం వైకుంఠధామానికి అవసరమయ్యే రూ.రెండు లక్షల విలువైన స్వర్గలోక రథాన్ని ప్రారంభించారు. మండలంలోని గ్రామాల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. సర్పంచ్ సమతవెంకటేశ్, మాజీ ఎంపీపీ భోజారాం పటేల్, జుట్టు లక్ష్మణ్, ఆత్మ చైర్మన్ సవ్వి అశోక్‌రెడ్డి, జుట్టు మహేందర్, రాకేశ్, రమేశ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.